పంచాయతీ అభివృద్ధిపై గ్రామ సభ తీర్మానం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని మండలంలోని ఖంద్రుమ్ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి మండల వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కేహరి,వార్డు సభ్యులు పూల దండలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన గ్రామసభలో పారిశుధ్యం,త్రాగునీరు,వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పాలకవర్గం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోవింద్, ప్రతిమ, ఉప సర్పంచ్, కిముడు డోంబై , టి బాల్ మొతి,పి.శోభన్ బాబు,ఎం ముద్దుల కృష్ణ, జన్ని బలరామ్,పి లచ్చన,కిముదు రుకుదార్, వివో ఏ రాము, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి 127వ జయంతి వేడుకలు

అల్లూరి స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో, అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేద్దామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో విప్లవ వీరుడు అల్లూరి సితారామరాజు 127వ జవ్యంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కుఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, అల్లూరి కీర్తి దశ దిశలో వ్యాపించి ఉందని, ఎన్నేళ్ళైనా ఆయన స్ఫూర్తిని మనం చర్చిస్తూనే ఉంటామని అటువంటి మహనీయుని పేరుతో ఏర్పడిన జిల్లాలో పని చేయడం అదృష్టంగా భావించి ఇక్కడి గిరి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. గిరి ప్రజలకోసం, వారికి సేవలు అందించడం కోసం కొన్ని రాష్ట్రాలలో ఐటిడిఎలు ఏర్పాటు చేసారని, వాటిలో ప్రాజెక్ట్ అధికారులుగా విధులు నిర్వర్తించే వారిని ప్రత్యేకంగా పరిశీలించి నియమిస్తారని తెలిపారు. అటువంటి వారి ద్వారా గిరిజన ప్రాంతాలలో కొంత మార్పు వచ్చిందన్నారు. ఐతే ఇక్కడితో ఆగకుండా సమస్యలు, లోటుపాట్లు గుర్తించి ఆర్థిక, మానవ వనరుల లభ్యత మేరకు అందరి సహకారంతో అభివృద్ధి చేయాల్సి ఉందని కలెక్టర్ వివరించారు.

ఇక్కడి పాటశాలల్లో విద్యార్థులకు సిగ్గు, బిడియం ఎక్కువని వాటిని పారద్రోలేందుకు, ఇతరులతో నేరుగా మాట్లాడే విధంగా చర్యలు తీదుకోవాలని సూచించారు. రంపచోడవరంలో యోగా ద్వారా దీనిని సాధించడం జరిగిందని గుర్తు చేసారు. కేవలం 40 రోజుల యోగ శిక్షణ ద్వారా కొంతమంది పిల్లలు బెంగుళూర్ లో జరిగిన యోగ పోటీలలో పాల్గొని రెండవ స్థానం సాధించారన్నారు. అటువంటి వారిని గుర్తించి వారికి అవసరమైన తర్ఫీదు ఇస్తే జిల్లాకు, రాష్ట్రానికి ఉపయోగపడతారని తద్వారా ప్రస్తుత అభివృద్ధిని తదుపరి స్థాయికి తీసుకువెల్ల వచ్చని తెలిపారు. విద్యా వ్యవస్థలో కొత్త వ్యూహాలు అమలుకు చర్యలు తీసుకుంటామని తద్వారా వారు జిల్లాకు, రాష్ట్రానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ పేర్కొన్నారు.

రహదారి సౌకర్యం విషయానికి వస్తే పూర్తి స్థాయిలో రహదారులు ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, అందులో భాగంగా పాడేరు ఐటిడిఎ పరిధిలో గతంలో రహదారి సదుపాయం లేని 2500 గ్రామాలుండగా వాటిని 978కి తగ్గించగలిగామని, రంపచోడవరం ఐటిడిఎ పరిధిలో రహదారి సదుపాయం లేని 573 గ్రామాలుండగా వాటిని 250కి తగ్గించగలిగామని వివరించారు. దీనిని తదుపరి స్థాయికి తీసుకు వెళ్ళాల్సిన భాధ్యత మనందరిపైన ఉందన్నారు. అల్లూరి స్ఫూర్తితో ప్రాంతీయ, పార్టీలకు అతీతంగా అందరూ హాజరు కావడం ఎక్కడా చూడలేదని, ఇది మంచి పరిణామమని, ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని సూచించారు.

ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ, అల్లూరి ఆయుష్షు తక్కువే అయినా కీర్తి ప్రతిష్టలు ఎక్కువగా సాధించారని కొనియాడారు. అటువంటి వారి చరిత్రలు పిల్లలకు చెప్పడం ద్వారా వారిలో స్ఫూర్తి నింపవచ్చని చెప్పారు. ఎక్కడ పుట్టినా ఎక్కడ పనిచేసినా ప్రస్తుతం పని చేస్తున్న మన్యం ప్రాంతం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఎంపి డా. తనూజ రాణి మాట్లాడుతూ, పోరాటాల సాధనతోనే హక్కులు సాధించవచ్చని అల్లూరి నిరూపించారని, అదే స్ఫూర్తితో ఆదివాసీల హక్కులు సాధన, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పాడేరు శాశన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ సాయుధ పోరాటంతోనే స్వాతంత్ర్యం సాధించవచ్చని నమ్మిన అల్లూరి సాయుధ పోరాటానికి సిద్ధమయ్యారని చెప్పారు. అరకు శాశనసభ్యులు రేగం మత్స్యలింగం మాట్లాడుతూ, అల్లూరి చరిత్ర ద్వారా మన్యం వాసుల భాధలు చదువుకున్నామని, ప్రస్తుతం కూడా వారి భాదలు అలానే ఉన్నాయని, వారికి జరుగుతున్నా అన్యాయాల నుండి కాపాడటానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, ఆదివాసీలకు శక్తి ఉందని, కాని యుక్తి కావాలని, అటువంటి యుక్తిని వినియోగించి అల్లూరి సీతారామరాజు శాయుధ పోరాటం చేసారని గుర్తు చేసారు. ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి అతిథులందరూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ. బి. పద్మావతి అల్లూరి జీవిత చరిత్రను క్లుప్తంగా ఆహ్లాదకరంగా, అందరికి అర్థమయ్యే విధంగా వివరించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వివిధ పాటశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అల్లూరి జన్మదినాన్ని పురష్కరించుకుని నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాటశాల 10వ తరగతి విద్యార్థిని ఎం. మేఘన, కందమామిడి జిటిడబ్ల్యు స్కూల్ 10వ తరగతి విద్యార్థిని వి ప్రమీల మొదటి, రెండవ బహుమతులు గెలుచుకున్నారు. అదేవిధంగా డ్రాయింగ్ పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాటశాల 10వ తరగతి విద్యార్థిని షేక్ దిల్వరి బీబీ, కందమామిడి జిటిడబ్ల్యు స్కూల్ 10వ తరగతి విద్యార్థిని పంగి ఎల్లమ్మ మొదటి, రెండవ బహుమతులు గెలుచుకున్నారు. ఉపన్యాస పోటీలలో కందమామిడి జిటిడబ్ల్యు స్కూల్ 10వ తరగతి విద్యార్థిని జి. ప్రవల్లిక, గుత్తులపుట్టు జిటిడబ్ల్యు స్కూల్ 8వ తరగతి విద్యార్థి బి. నాగ చరణ్య మొదటి, రెండవ బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సందర్శన

విశాలాంధ్ర-అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం అనంతగిరి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీస్ స్టేషన్ యొక్క రికార్డ్స్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. 2024 సాధారణ ఎన్నికల్లో సక్రమంగా విధులు నిర్వర్తించి నందుకు, మరియు పోలీస్ స్టేషన్ యొక్క రికార్డ్స్ సక్రమంగా మెయింటేనెన్స్ చేస్తున్నందుకు అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎస్సై కరక రాము ను అభినందించారు. మరియు టూరిజం ప్రదేశాల్లో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తగు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో అరకు సి ఐ

శిధిలావస్థలో పాఠశాల భవనం... సచివాలయంలో తరగతుల బోధన

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ప్రభుత్వ బడుల్లో అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్ప ఆచరణలో పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. దీంతో ప్రభుత్వం బడిలో చదువుతున్న గిరి విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇందుకు నిదర్శనం గసభ పంచాయతీ కేంద్రంలోనున్న ప్రాథమిక పాఠశాల భవనమే నిదర్శనంగా చెప్పవచ్చు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన పాఠశాల భవనం పూర్తిగా శిథిలవస్థలో చేరి నేల ఓ రికే పరిస్థితిలో ఉండడంతో ఆ పాఠశాలలోని విద్యార్థులకు చదువు సాగించడం కష్టతరంగా మారింది. దీంతో తప్పని పరిస్థితుల్లో ఆ గ్రామానికి నూతనంగా నిర్వహిస్తున్న సచివాలయ భవనంలో తరగతులు విద్యాబోధన సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. సచివాల య భవనం కూడా అసంపూర్తిగా నిర్మించి ఉండడంతో చలిగాలులు వీచినప్పుడు, వర్షాలు కురిసినప్పుడు అక్కడి విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. గసభలోగల ఆ పాఠశాలలోని సుమారు 22 మంది విద్యార్థిని,విద్యార్థులు చదువుతున్నారు. గత ఏడాది క్రితం పాఠశాల భవనం పూర్తిగా శిధిలా వస్థలో చేరి కూలిపోయే పరిస్థితిలో చేరింది. అప్పటినుంచి అధికారులు ఎటువంటి మరమ్మత్తు పనులు చేపట్టలేదు. పలుమార్లు ఆ గ్రామస్తులు సంబంధిత ఉన్నత అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ దశలో ఉన్న సచివాలయ భవనంలో తరగతుల బోధనలో సాగిస్తుండగా అక్కడ కిటికీలు కానీ తలుపులు లేకపోవడంతో పాటు విద్యుత్ సౌకర్యం, బ్లాక్ బోర్డు సౌకర్యం కూడా లేదు. దీంతో అక్కడి ఉపాధ్యాయుడు విద్యార్థులకు గోడలో సుద్ధముక్కలతో రాస్తూ విద్యాబోధన సాగిస్తున్నాడు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో పాఠశాల భవనం నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

జేఈఈ మెయిన్స్‌లో గిరి విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-హుకుంపేట : జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో అల్లూరి జిల్లా పాడేరు మండలం కిండంగి గ్రామానికి చెందిన బొర్ర కోటేశ్వరరావు, యక్షిత దంపతుల పెద్ద కుమారుడైన బొర్ర ఆయుసన్ అనే గిరి విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి 2024 జేఈఈ మెయిన్స్‌లో 96.93 శాతం ఉత్తీర్ణతతో ఆల్ ఇండియాలో 339 కేటగిరి సాధించా డు. అతనికి తమిళనాడులోని తిరు చురపల్లి ఎన్ఐటి కాలేజీలో సీటు దక్కించు కున్నాడు. ఎన్ఐటి సీటు సాధించిన విద్యార్థికి వారి తల్లిదం డ్రులతో పాటు మేనమామలు మరియు ఆ గ్రామస్తులు అభినందించారు.

ఎమ్మెల్యే చొరవతో నూతన బోర్లు మంజూరు

విశాలాంధ్ర-హుకుంపేట : మండలంలో గల సూకూరు పంచాయతీ ఎస్ నడింవీధి, మర్రివలస గ్రామాలకు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం చొరవతో నూతన బోర్లు మంజూరయ్యాయని స్థానిక సర్పంచ్ ధనసని సత్యవతి, అన్నారు. గురువారం సర్పంచ్, ఎంపీటీసీ సింహాచలం చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి నూతన బోర్లు కొట్టించడం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు ఎన్నో ఏళ్లుగా ఈ గ్రామాలలో మంచినీరు సదుపాయం లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, ఇపుడు నీటి సమస్య తీరుతుందని ఆమె ఉన్నారు. బోర్లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తు లు సర్పంచ్ ,ఎంపీటీసీ ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కలకు రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర-అనంతగిరి : ప్రపంచ జూనోసిస్ దినోత్సవం లో భాగంగా , ఈనెల 6 తారీఖున అత్యంత ప్రమాదకరమైన రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు పశు వైద్యశాలులో ఉచితంగా కాశీ పట్నం , అనంతగిరి మరియు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో పెంపుడు కుక్కలకు వేయడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని పెంపుడు కుక్కల యజమానులు వినియోగించుకోవలసిందిగా కాశీపట్నం పశు వైద్యాధికారి గణేశ్వరరావు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ గ్రామ సభ

విశాలాంధ్ర -గంగవరం.. ప్రజల భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సత్య సులోచన అన్నారు. మండలంలోని రాజంపాలెం గ్రామంలో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ప్రజల నుండి ప్రజలు రైతుల నుండి అర్జీలు రావడం జరిగిందన్నారు. ఈ గ్రామ సభలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జిలాని విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవంటూ రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య తెలిపారు. గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద వాహన తనిఖీ చెప్పట్టి రికార్డ్స్ లేని వాహనాలకు ఫైన్ విధించారు. పలువురు ఆకతాయిలు వాహనాలను అధిక వేగంతో నడుపున్నారని స్థానికులు ఎస్సై గార్కి తెలపడంతో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం వాహన దారులకు ప్రయాణాలు, ప్రమాదాలపై అవగాహన కలిపించారు.

విజయవంతమైన కేజి టు పీజీ విద్యాసంస్థల బంద్

విశాలాంధ్ర-బెలగాం : విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా గురువారం పార్వతీపురంలో ఎఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ఓ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అన్ని విద్యాసంస్థలకు విద్యార్థి సంఘాల నాయకులు వెళ్లి న్యాయబద్ధంగా జరుగుతున్న బందుకు అన్ని విద్యాసంస్థలు సహకరించాలని కోరడంతో గురువారం జిల్లా కేంద్రంలో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఈసందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి. రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల ప్రభుత్వ రంగ ఉద్యోగాలు, కేంద్రంలో 60 లక్షల ప్రభుత్వ రంగ ఉద్యోగాలు, ఒక్క రైల్వేలోనే మూడున్నర లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వీటిని భర్తీ చేస్తే ఎంతోమంది చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని కానీ ఈ ప్రభుత్వాలు ఏవీ కూడా ఆ పని చేయడం లేదని మండిపడ్డారు. పైగా పేపర్ లీకేజీలు జరుగుతుంటే వాటిపై కనీసం చర్చించకుండా నేరస్తులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు ఇటువంటి నిరంకుశ పద్ధతులను అనుసరిస్తున్నంతకాలం మా విద్యార్థి ఉద్యమాలు ఆగవని పోరాడుతూనే ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ కె. సోమేష్ మాట్లాడుతూ నీట్ లో అవకతవకలు జరిగాయని దాన్ని ప్రధానంగా నీట్ పత్రాలను లీక్ చేసిన విజయేంద్ర గుప్తా ఒప్పుకున్నాడని ఈ విషయాన్ని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించినప్పటికీ నీట్ పరీక్షను ఇంకా ఎందుకు రద్దు చేయలేదని పార్లమెంట్లో ఈ అంశంపై చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. నీట్ అనేది ఎంతోమంది డాక్టర్లను తయారు చేసే పరీక్ష అని అలాంటి పరీక్షల్లో నిర్లక్ష్యం వహిస్తే రేపు దేశ ఆరోగ్య వ్యవస్థకే పెనుముప్పుగా పరిణమిస్తుందని కాబట్టి వెంటనే ఈ నీట్ పరీక్షను రద్దు చేయాలని, (ఎన్.టి.ఎ) నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై తగిన చర్యలు తీసుకోవాలని, మళ్లీ ఎగ్జామ్ కండక్ట్ చేయాలని, కేంద్రం ఆధీనంలో కాకుండా పూర్వ పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వాలు స్వతంత్రంగా ఎగ్జాం కండక్ట్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అఖిల్ మాట్లాడుతూ ఇప్పటివరకు మన రాష్ట్రంలో విలీనం పేరుతో దాదాపు పదివేల పాఠశాలలను మూసేశారని వాటిని వెంటనే తెరిపించాలన్నారు. ఆ పాఠశాలలతో కలిపి మన రాష్ట్రంలో 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని మెగా డిఎస్సీ పేరుతో 16,000 పోస్టులు భర్తీ చేసి ఆగిపోవడం కాదని మిగిలిన పోస్టులను కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు, పిడిఎస్ఓ నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

మహేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే జగదీశ్వరి పరామర్శ

విశాలాంధ్ర-కురుపాం : గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు బుధవారం రాత్రి మృతి చెందిన టిడిపి కార్యకర్త అర్తాపు మహేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పరామర్శించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఓదార్పునిచ్చారు. ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటానని, ఏ అవసరమైన నేరుగా సంప్రదించవచ్చు నేనీ హామీ ఇచ్చారు.నాయకులు కోలా రంజిత్ కుమార్,చందక రామకృష్ణ, గవరయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గంగాడ సర్పంచ్‌గా లక్ష్మి నియామకం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నియోజక వర్గంలోని బలిజిపేట మండలం, గంగాడ గ్రామానికి చెందిన వైసిపి సర్పంచ్ గంట లతా మంగేష్కర్ ఇటీవల కాలంలో అనారోగ్య కారణంగా అకాల మరణం చెందారు. కాళీ అయిన సర్పంచ్ స్థానంలో అదే గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్ వద్దాది లక్ష్మీనీ సర్పంచ్‌గా నియామకం చేస్తూ పంచాయతీ శాఖ అధికారులు ఉత్తర్వులను జారీ చేయగా గురువారం పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు క్యాంప్ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా గ్రామ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో నూతనంగా నియామకం కాబడిన సర్పంచ్ లక్ష్మి, భర్త అప్పుతరావులకు ఆ ఉత్తర్వులను అంద జేసారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా నడుచుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తద్వారా ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. మీకు అండగా తానెప్పుడూ ఉంటానని గ్రామ నాయకులకు, కార్యకర్తలకు భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గంట సూర్యనారాయణ, బొమ్మి నారాయణరావు, గంట వెంకట నాయుడు, ఎంపీటీసీ ద్రరు శంకరరావు, ఎక్స్ ఎంపీటీసీ జగన్, వేగిరెడ్డి శ్రీను, పాల్గొన్నారు.

సీతారామరాజు వ్యక్తి కాదు... సమూహ శక్తి

విశాలాంధ్ర-పార్వతీపురం : అల్లూరి సీతారామరాజు వ్యక్తికాదని, సమూహశక్తిని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ఎస్ శోభిక అన్నారు. గురువారం అల్లూరు సీతారామరాజు 127వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక అల్లూరు సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 జూలై 4వ తేదిన విశాఖపట్నం జిల్లా పాండ్రంగి గ్రామంలో జన్మించారని అన్నారు. అల్లూరి సీతారామరాజు అంటే విప్లవ యోధుడని, సంగ్రామ భేరి, స్వాతంత్ర్య నినాదం, సమరగీతం, ఉద్యమజ్వాలని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని ఆమె అన్నారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు అన్నారు. మన్యం వీరుడు, తెలుగు జాతి యుగపురుషుడు అల్లూరి' అంటూ అల్లూరికి నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు యావత్ దేశానికి స్ఫూర్తిదాయకమని,మన్యం వీరుడు'గా పేరుగాంచిన అల్లూరి సీతారామ రాజు బ్రిటిష్ బలగాలపై దాడికి నాయకత్వం వహించి వారికి ముల్లులా మారారని అన్నారు. సీతారామరాజు ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి, వారిలో జాతీయతా భావాన్నీ, దేశభక్తినీ పురిగొల్పాయిని అన్నారు. సన్యాసి జీవితం గడిపిన రాజు, తన స్వీయ ముక్తి కంటే, అణగారిన ప్రజల సాంఘిక, ఆర్థిక విముక్తికి కృషి చేయడమే తన విద్యుక్త ధర్మమని భావించాన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. కేశవనాయుడు, కలెక్టరేట్ పరిపాలన అధికారి వేణుగోపాలరావు, జిల్లా పంచాయితీ అధికారిబి. సత్యనారాయణ , రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న

విశాలాంధ్ర-కురుపాం : మన్యం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి (మలేరియా, టైఫాయిడ్) లాంటి విష జ్వరాల నుండి గిరిజనుల ఆరోగ్యాలను కాపాడాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు, కురుపాం మండలం లోని ఏజన్సీ గ్రామాలైన మొండెం ఖల్ పరిశర గ్రామాల్లో సిపిఐ ప్రతినిధుల బృందం పర్యటించి%శీ%ది, ఈ సందర్భంగా మాట్లాడుతూ, కురుపాం, గుమ్మ లక్ష్మి పురం మండలాల్లో విష జ్వరాలు విజృభించి వయస్సు తో నిమిత్తం లేకుండా మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతోమంచం బాధపడుతున్నారు,, భద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రి లో ఒక మంచం పై ఇద్దరు లేక ముగ్గురు ఉంది వైద్యం కోసం వచ్చార%శీ%టే సమస్య ఎంత తీవ్రముగా ఉందో అర్థమవుతుందన్నారు, జ్వర పీడితులకు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న మందులు చాలట్లేదని వివిధ సోషల్ మీడియా లో రెండు రోజుల నుండి వార్తలు వస్తున్నాయని,ప్రభుత్వ ఉన్నాధికారులు వెంటనే స్పందించి ఏజన్సీ లో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి యుద్ధప్రాదిపదికిన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేసారు,, ఏజన్సీ గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి, దోమలు నివారణకు చర్యలు పంచాయతీ కార్యదర్శులు,, రక్షిత మంచినీటి సదుపాయాలు ఆర్ డబ్ల్యుఎస్ కల్పించాలని కోరారు. విష జ్వరాలను కట్టడి చేసేందుకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు,, ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, గిరిజన సమాఖ్య సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుండంగి లింగరాజు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మండంగి సింగన్న తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర- గుమ్మలక్ష్మీపురం : ఏజెన్సీ ప్రాంతాలలో మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. గురువారం గుమ్మలక్ష్మీపురం మండలంలోని ముతా ప్రాంతమైన ఎగువ తాడికొండ గ్రామం నుండి ఆడంగి, జంగడ, భద్ర గ్రామాలకి 2.6 కోట్లతో 3.5 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా రోడ్డు పనులు ప్రారంభించి, పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజల రాకపోకలకు వీళ్లు కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, గిరిజన నాయకురాలు బిడ్డిక పద్మావతి, భద్రగిరి ఇంజనీర్ డి ఈ సింహాచలం, జేఈ అప్పారావు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐటీడీఏ ఏపీవోగా చిన్నబాబు

విశాలాంధ్ర- సీతంపేట: ఐటీడీఏ, సీతంపేట ఏపీవో(జనరల్)గా జి.చిన్నబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆదేశానుసారం ఐటిడిఎ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉండే గిరిజనులకు ప్రభుత్వ పథకాలు సత్వరం అందేలా చర్యలు తీసుకొంటానన్నారు. ఈయన విశాఖపట్నంలోని గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణా సంస్థలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై సీతంపేట, ఐటిడిఎ ఏపీవోగా వచ్చారు.

బల్లుకోట రోడ్డు శిలాఫలకం ధ్వంసం చేసిన దుండగులు

విశాలాంధ్ర- కురుపాం : ఎన్నికలు ముందు నూతనంగా నిర్మించిన రావాడరోడ్ బిబల్లుకోట బిటి రహదారి కి సంబంధించి టేకరిఖండి గ్రామం ముందు ఏర్పాటు చేసిన శిలాఫలకం ను గుర్తు తెలియని వ్యక్తులు నాశనం చేశారు.మాజి ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి రహదారి ప్రారంభించి గ్రామస్థులు కు అంకితం చేశారు.

అల్లూరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి

జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు రుక్మాంగదయ్య

విశాలాంధ్ర-బెలగాం : విద్యార్థులు అల్లూరి సీతారామ రాజును ఆదర్శంగా తీసుకుని లక్ష్యం దిశగా ముందుకు సాగాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎం. రుక్మాంగదయ్య అన్నారు. ఈమేరకు పార్వతీపురం బెలగాం లోని గిరిజన బాలిక కళాశాల అల్లూరిని ఆదర్శంగాతీసుకుని ముందుకు సాగాలని అన్నారు. పార్వతీపురం బెలగాంలోని గిరిజన బాలికల కళాశాల వసతి గృహంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ధనాల చంద్రమౌళి అధ్యక్షతన అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి ఒక ధృఢ సంకల్పంతో ముందుకు సాగాడని కొనియాడారు. జిల్లా పంచాయతీ రాజ్ ఈసందర్భంగా ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎంవీఆర్ కృష్ణాజీ మాట్లాడుతూ మన్యం ప్రజల బ్రతుకులబాగు కోసం అల్లూరి సీతారామరాజు ప్రాణత్యాగం చేసారని అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన గొప్ప వీరుడు అల్లూరి అని అన్నారు. గిరిజన విద్యార్థులు అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి. రంజిత్ కుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు లాంటి వారి త్యాగాల వల్ల కలిగిన ప్రయోజనాలు, సౌకర్యాలు ఉపయోగించి భవిష్యత్ బాగు కోసం నిరంతరం ఆలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం సంక్షేమ అధికారి రాజేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

విజయోత్సవ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న తేదేపా నాయకులు

విశాలాంధ్ర -కురుపాం : నేడు నిర్వహించే కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి విజయోత్సవ సభ ఏర్పాట్లును టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, ఐదు మండలాల నాయకులు మర్రాపు పురుషోత్తంనాయుడు, దొంకాడ రామకృష్ణ, కోలా రంజిత్ కుమార్, శేఖర్ పాత్రుడు, అక్కేన మధుసూదన్ రావు, బాబు విజయాంకుశం, చందక రామకృష్ణ, పొట్నూరు వెంకట్ నాయుడు,పల్లా రాంబాబు, తదితరులు గురువారం పర్యవేక్షణ చేశారు. భారీ జన సమీకరణ నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తుగా ఏర్పాటు చేశారు. మండలాలవారీగా నాయకులకు ప్రత్యేక భాధ్యతలు అప్పగించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గురువారం రావాడ రామభద్రపురం పీ హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ శంకర రావు ఆధ్వర్యంలో విద్యార్థులు కు పరీక్షలు నిర్వహించారు. వ్యక్తిగత పారిశుద్ధ్యం, చేతులుశుభ్రపరచడంపై విద్యార్థులు కు అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. రామ గోవింద, వార్డెన్ కె. సూర్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు 127వ జయంతి వేడుకలు ఐటిడిఏ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామ రాజు, గాం మల్లుదొర, విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం భగవాన్ బిర్సాముండా విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఐటిడిఏ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ సీతారామరాజు ఆయుష తక్కువైనా కీర్తి గొప్పదని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి స్వాతంత్ర సాధనకు నాంది పలికిందన్నారు. బ్రిటిష్ వారిపై యోధుల గురించి పాఠశాల విద్యార్థులకు త్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తిరుగుబాటు చేసిన పోరాట అవగాహన కల్పించాలని, ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్.ప్రభాకర్, ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఇఇ డి.వి.ఆర్ ఎం.రాజు, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, ప్రాజెక్టు ఉద్యాన వన అధికారి ఎన్.అశోక్, ఏపిఓ శ్రీనివాస కుమార్, గురుకులం ప్రిన్సిపాల్ మూర్తి, ఎన్.సీతారామయ్య, ఐటిడి ఏ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట : మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు జయంతిని

మండల కేంద్రంలో గల స్థానిక సిల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తాసిల్దార్ కృష్ణారావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి ఫోటో కు పూల దండలు వేసి రెవెన్యూ సిబ్బంది నివాళులు అర్పించారు. అల్లూరిని స్ఫూర్తిగా తీసుకొని పాడేరు అల్లూరి జిల్లాగా ప్రకటించడం ఆనందదాయకమని ఆయన కొని ఆడారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ అసిస్టెంట్ ఎం మోహన్ రావు, స్థానిక వీఆర్వో డి కొండబాబు, కె చరణ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్: అల్లూరి సీతారామరాజు అంటే వ్యక్తి కాదు సమూహ

శక్తి అని, ఆయన యావత్తు దేశానికే సమయ పూర్తిగా నిలిచారని మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ అన్నారు.గురువారం అల్లూరు సీతారామరాజు 127వ జయంతి వేడుకలు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 జూలై 4వ తేదిన విశాఖపట్నం జిల్లా పాండ్రంగి గ్రామంలో జన్మించారని అన్నారు. అల్లూరి సీతారామరాజు అంటే విప్లవ యోధుడని, సంగ్రామ భేరి, స్వాతంత్ర్య నినాదం, సమరగీతం, ఉద్యమ జ్వాల అని ఆమె పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని ఆమె అన్నారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు అన్నారు.మన్యం వీరుడు, తెలుగు జాతి యుగపురుషుడు అల్లూరి' అంటూ అల్లూరికి నివాళు లర్పించారు.అల్లూరి సీతారామరాజు యావత్ దేశానికి స్ఫూర్తిదాయకమని, మన్యం వీరుడు'గా పేరుగాంచిన అల్లూరి సీతారామ రాజు బ్రిటిష్ బలగాలపై దాడికి నాయకత్వం వహించి వారికి ముల్లులా మారారని అన్నారు.ఇన్చార్జి మేనేజర్ రూబేను మాట్లాడుతూ సీతారామరాజు ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి, వారిలో జాతీయతా భావాన్నీ, దేశభక్తినీ పురిగొల్పాయిని అన్నారు. సన్యాసి జీవితం గడిపిన రాజు, తన స్వీయ ముక్తి కంటే, అణగారిన ప్రజల సాంఘిక, ఆర్థిక విముక్తికి కృషి చేయ డమే తన విద్యుక్త ధర్మమని భావించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిపిఓ కనకారావు డి.ఇ కిరణ్, ఎ.ఈ ఆనందరావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నారాయణరావు, వినయ్, సానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, సి ఎం ఎం విజయకుమార్, జేఏవో అశోక్, కిషోర్, సురేష్, శంకరరావు, విజయ గౌరీ పుష్పలత శైలజ పద్మావతి హేమంత్, వెంకటరావు సిబ్బంది పాల్గొన్నారు.

జీకే వీధి: జీకే వీధి మండలంలో అల్లూరి సీతారామరాజు జయంతి

సందర్భంగా కూడలి జంక్షన్లో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పూలతో జనసేన నాయకులు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లడుతూ బ్రిటిష్ పాలకుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు మన్యం వీరుడు అని కొనియాడారు. స్వతంత్ర సంగ్రామంలో ప్రత్యేక అధ్యాయం అల్లూరి సీతారామరాజు జీవితం అని, అచంచలమైన ఆత్మవిశ్వాసం గుండెలనిండా దేశభక్తి స్వతంత్ర పోరాటంలో ధైర్య సాహసాలు నేటి యువతకు ఆదర్శం అన్నారు. మన్యం ప్రజల గుండెల్లో ప్రతిక్షణం నిలిచిపోయిన ధీరుడు, నెత్తురు మరిగే యువతకు ఆరాధ్యుడు అంటూ వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జీకే వీధి మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, ఉపాధ్యక్షులు బత్తుల సిద్ధార్థ మార్క్ ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి జనసేన పార్టీ అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ మెంబర్ గొర్లె వీర వెంకట్, యువత అధ్యక్షులు అరడ కోటి, వనపల ఈశ్వరరావు, జనసైనికులు పాల్గొన్నారు.

మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో ప్రభుత్వ జూనియర్

కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాలలో విద్యార్థి విద్యార్థులకు మన్యం వీరుడు యొక్క జీవిత చరిత్రపై అవగాహన కల్పిస్తూ భారతదేశంలో బ్రిటిష్ వల్ల పాలనకు వ్యతిరేకంగా సమద్వంతంగా తిరుగుబాటు చేసి భారతీయ విప్లవకారుడు బ్రిటిష్ వారు వారు మద్రాస్ అటవీ చట్టానికి ప్రతిస్పందన గా ఆదివాసులు మూడు వ్యవసాయ జీవన విధానాన్ని ముప్పు వాటిల్లుతుందని బ్రిటిష్ వారు పాలన పట్ల అసంతృప్తి పెరగటం వల్ల తిరుగుబాటుకు దారితీసింది ఆదివాసులు సంయుక్త దళాయి సమీకరించడం ద్వారా భారతదేశంలో ఆంధ్ర మరియు బ్రిటిష్ సరిహద్దుల్లో బ్రిటిష్ దళారులకు వ్యతిరేకంగా పోరాటంలో నిమగ్నమై హీరో ఆఫ్ ది జంగల్గా బిరుదు పొందగలరని ప్రిన్సిపల్ మంజుల వీణ ప్రసంగించారు.

చింతూరు :అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం

చింతూరు మండలంలో అల్లూరి సీతారామరాజు 127 ఘనంగా నిర్వహించారు. చింతూరు కూడలి లోని స్వతంత్ర సమరయోధులు బ్రిటిష్ సామ్రాజ్యంనీ కదగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డివివి రమణారెడ్డి, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు పాయం వెంకయ్య, తెలుగు యువత అధ్యక్షులు జి సురేష్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ ఓ.నరసింహారావు , తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శీలంతమయ్య ,జనసేన నాయకులు పయ్యాల నాగేశ్వరరావు, ప్రదీప్కుమార్, తెలుగుదేశం నాయకులు మహమ్మద్ ఆసిఫ్ చింతూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతూరు : తహసిల్దార్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు

జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల సందర్భంగా సీతారామరాజు చిత్రపటానికి తహశీల్దార్ ఎం.డి నజీముల్లా షా , కార్యాలయ సిబ్బంది పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బొడ్డెల దేవయ్య, సీనియర్ అసిస్టెంట్ పండా రామకృష్ణ, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

సీలేరు : శ్రీ అల్లూరి సీతారామరాజు127 జయంతిని పురస్కరించుకొని

దారకొండ సీలేరులో అల్లూరి జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొర్లె గణేష్రావు మాట్లాడుతూ 27 సంవత్సరాల వయసులోనే సుమారు 177 గ్రామాలకు చెందిన 26 వేల మంది స్వతంత్ర యోధులైన తిరుగుబాటుదారులను సమీకరించి ఆంగ్లేయులను గడగడ లాడించి మన్యం పోరాటం చరిత్రలో నిలిచిపోయిన సీతారామరాజు గారిని ప్రతి గిరిజనులు జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దారకొండ యూత్ సీలేరు గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్వతీపురం : బ్రిటిష్ వారిని గడగడ లాడించిన అల్లూరి సీతారామరాజు

విప్లవవీరుడిగా చరిత్రలో నిలిచారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు.గురువారం కళాశాలలో అల్లూరు సీతారామరాజు 127వ జయంతి వేడుకలను నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు అంటే విప్లవయోధుడని, సంగ్రామభేరి, స్వాతంత్ర్య నినాదం, సమరగీతం, ఉద్యమజ్వాలని తెలిపారు.అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడన్నారు. కేవలం 27ఏళ్ళ వయసులోనే బ్రిటీషు సామ్రాజ్యాన్ని గడగడ లాడించారని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ శాంతకుమారి, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ఇంచార్జిలు,కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకొండ : స్వాతంత్ర సమరయోధుడు హరిజన గిరిజన బడుగు వర్గాల

ఆశాజ్యోతి అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలని ఆయన బాటలో నడవాలని స్థానిక శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా గురువారం తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు స్వాతంత్ర ఉద్యమంలో కీలకమైన పాత్ర పోషించి స్వాతంత్ర సంగ్రామాన్ని తీవ్రస్థాయిలో తీసుకు వెళ్ళేందుకు కీలక పాత్ర పోషించారని నిరంతరము గిరిజనుల హక్కుల కోసం అనేకమైన పోరాటాలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో డిఎస్పి జీవీ కృష్ణారావు సీఐ ఎం చంద్రమౌళి ఎస్సై ప్రశాంత్ కుమార్ కమిషనర్ సర్వేశ్వరరావు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు127వ జయంతిని మండల కేంద్రంలో స్థానిక అల్లూరి యూత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి ఆ సంఘం నాయకులు నివాళులు అర్పించారు. అల్లూరిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉద్యోగల భర్తీ కోసం యువత ముందుకు కదిలి పోరాటం సాగించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కె సూర్య ప్రకాష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్

ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, అల్లూరి యూత్ నాయకులు ఎస్ రామకృష్ణ, ఏం నవ సూర్య, అరుణ్ రాజ్, యువత తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : ఈ రోజు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి 127వ జయంతి సందర్భంగా రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న అల్లూరి

విగ్రహాలకు రాజవొమ్మంగి సిఐ సన్యాసి నాయుడు,ఎస్ ఐ వెంకయ్య మరియు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అల్లూరి స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి అతి చిన్న వయసులోనే ప్రాణాలు అర్పించారని ఘంటన్న, మల్లన్నదొర వంటి ఎంతోమంది గిరిజనుల సహాయంతో ఉద్యమాన్ని నడిపారని తెలిపారు,ఆయనను ఆదర్శంగా తీసుకుని యువత ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ అభివృద్ధికి తోడ్పాలని తెలియజేసారు.

చింతపల్లి : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతోత్సవాలను మన్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక

పాత బస్టాండ్ కూడలిలో గత ఏడాది కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, కిషన్ రెడ్డిల చేతుల మీదుగా తంగేడి రాజులు ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహానికి తంగేడు రాజుల నిర్వహించిన అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఏ ఎస్ పి ప్రతాప్ శివ కిషోర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే క్రమంలో స్థానిక తహసిల్దార్ రామకృష్ణ, తెదేపా, జనసేన నాయకులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏఎస్పి ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ నాటి బ్రిటీష్ పాలకులు గిరిజనుల పై చేస్తున్న దాష్టికానికి చలించిన అల్లూరి సీతారామరాజు చిరుప్రాయంలోనే చిచ్చర పిడుగై గిరిజన ప్రాంతానికి వచ్చి గిరిజనుల అభ్యున్నతి కోసం గిరిజనులలో ఉద్యమ స్ఫూర్తిని నింపి బ్రిటీష్ పాలకుల దౌర్జన్యాలపై దండెత్తారన్నారు. ఆయన స్ఫూర్తితో గాం సోదరులు ఉద్యమంలో కీలక భూమిక పోషించారన్నారు. అటువంటి అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ పాలకుల చేతిలో మరణించి వందేళ్ల పూర్తి అయినప్పటికీ ఆయన ఉద్యమ స్ఫూర్తిని ఈ ప్రాంతీయులు మరువ లేదన్నారు. ప్రతి ఏటా అల్లూరి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తంగేడు రాజులతో పాటు, స్థానిక సిఐ రమేష్, పోలీసులు, తెదేపా, జనసేన పార్టీలకు చెందిన నాయకులు లక్కోజు నాగభూషణం, లక్ష్మణ్, మంగు రామకృష్ణ, వంతల బుజ్జిబాబు, కిముడు పండు, జిసిసి విశ్రాంత ఉద్యోగి బి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం : చిన్న వయస్సులోనే బ్రిటిష్ వారిని గడగడ లాడించిన

అల్లూరి సీతారామరాజు విప్లవవీరుడిగా చరిత్రలో నిలిచారని జిల్లా ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజీ తెలిపారు.గురువారం జిల్లా ఇంజనీరింగ్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో అల్లూరు సీతారామరాజు 127వ జయంతి వేడుకలను నిర్వహించారు. క్షత్రియ కుటుంబంలో పుట్టినప్పటికీ గిరిజనుల కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి అల్లూరి సీతారామరాజన్నారు. విప్లవయోధుడైన అల్లూరి 27ఏళ్ళ వయసులోనే బ్రిటీషు సామ్రాజ్యాన్ని గడగడ లాడించారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అనంతగిరి : మండల కేంద్రం బొడ్డచెట్టు కోలనీ గ్రామం అంగన్వాడీ

సెంటర్లో టీచర్ పి.సరస్వతి అధ్యక్షతన అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అతిథులుగా పాల్గొన్న అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు అనంతగిరి సర్పంచ్ సోమెల రూతు ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి బొడ్డచెట్టు కోలనీ గ్రామంలో జరిగాయి. భారతదేశంలో వ్యాపార నిమిత్తం వచ్చిన తెల్లదొరలు భారతదేశాన్ని వారి గుప్పెట్లో పెట్టుకొని భారతి యులను బానిసలుగా చేసి దేశంలో ఉన్న వనరులను బ్రిటిష్ తెల్లదొరలు వారి దేశాలకు ఎగుమతి చేస్తు తరలిస్తున్న చూపుడు. భారతదేశాన్ని విడిచి పెట్టి వెళ్ళిపోవాలని ఉద్యమించారు.గిరిజన ప్రాంతంలో ఘంటనదొర, మల్లుదొరలతో కలిసి గిరిజన ఉద్యమకారులతో తెల్లదొరల పెత్తనంపై ఉద్యమించారు. వారి అడుగు జాడల్లో నడుస్తూ మన చట్టాలు, హక్కులు కాపాడాలని జి.ఓ నెంబర్ 3 పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని, గిరిజన ప్రజానీకం ఉద్యమంలో పాల్గొని అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని కొన్నసాగించాలని కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రధాని సరస్వతి, ఆయా సీతమ్మ బడిమెల.వెంకటలక్ష్మి, దీసరి సువనీ పిల్లలు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీతానగరం: చిన్న వయస్సులోనే బ్రిటిష్ వారిని గడగడ లాడించిన

అల్లూరు సీతారామరాజు 127వ జయంతి వేడుకలను లచ్చయ్య పేటలో నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. క్షత్రియ కుటుంబంలో పుట్టినప్పటికీ గిరిజనుల కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి అల్లూరి సీతారామరాజన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంపస్వామి, విగ్రహాలదాత శ్రీరాములు నాయుడు, సెక్రటరీ మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

కొమరాడ... ఘనంగా అల్లూరు సీతారామరాజు జయంతి వేడుకలు

మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అల్లూరు సీతారామరాజు 127 జయంతి వేడుకలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయం శాఖాగంగా లయం ప్రభుత్వ జూనియర్ కాలేజ్లో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఎం మల్లికార్జునరావు పూలమాలవేసి జోహార్ అల్లూరి సీతారామరాజు అంటూ నివాళులర్పించారు ఎంపీడీవో ఎం మల్లికార్జునరావు మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఒక విప్లవీరుడని ఆ రోజుల్లో ప్రతి గిరిజనుడు ఎంతో పోరాడి బ్రిటిష్ వా ళ్ళ తూటాలకు మరణించి భారతదేశం దేశానికి స్వతంత్రం రాడానికి అతను ఎంతో కీలక పాత్ర పోషించారని అలాగే ప్రతి విద్యార్థి చదువుతోపాటు మన చుట్టుపక్కల ఉన సమస్యలపై ఎప్పుడు ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఒక సైనికుల పని చేయాలని చేయాలని అన్నారు గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమైన భావితరాలకు అల్లూరి సీతారామరాజు ఒక స్ఫూర్తిగా నిలుస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో శాఖా గ్రంధాలయం కొమరాడ అధికారి హారిక ధర్మారావు ప్రిన్సిపాల్ వై నాగేశ్వరరావు ఏవో రమేష్ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

సీతంపేట: మన్యంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు

అధికారులు ఘనంగా నిర్వహించారు మన్యం ప్రాంతానికి అల్లూరి సీతారామరాజు చేసిన సేవలను స్మరించుకున్నారు. బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసి గిరిజనులకు పూర్తి స్వతంత్రాన్ని అందించారు, అదేవిధంగా మండలంలో ప్రభుత్వ కార్యాలయా లు అన్నింటిలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను నిర్వహించారు సీతంపేట మెయిన్ రోడ్ లో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి స్థానిక సర్పంచ్ ఆరిక కళావతి పూలదండలేసి అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు.

బెలగాం : పార్వతీపురం ఐటిడిఎ వద్ద యుటిఎఫ్, గిరిజన సంఘం,

సిఐటియు, భాషా వాలంటీర్ల సంఘాల ఆధ్వర్యంలో గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్. మురళి మోహన్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు హిమరికి బలరాం, బిడ్డిక వెంకటేశ్ అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అల్లూరి పోరాట స్ఫూర్తితో గిరిజన సమస్యలపై పోరాడాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో ఊయక గంగరాజు, కొండగొర్రి సుబ్బారావు, బిడ్డిక సుక్కు బి. గౌరమ్మ. తదితరులు పాల్గొన్నారు.

స్థానిక బెలగాం సుందరయ్య భవనంలో అల్లూరి జయంతిని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిఐటియు నాయకులు గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన వారిలో ఆయన ఒకరని నేడు అల్లూరి సీతారామరాజు మనకెంతో ఆదర్శమని, మన భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని పోరాటం చేశారని కానీ నేడు అల్లూరి కోరుకున్న స్వరాజ్యం ఎక్కడ కనిపించడం లేదన్నారు. నేడు భారతదేశంలోని బిజెపి పరిపాలన చేస్తుందని ఎక్కడ చూసినా మతపరమైన గొడవలకు దారితీస్తుందని కుల మతతత్వం దాడులకు గురిచేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణచి వేస్తోందని నిరంకుశ వలన తీసుకువస్తుందని అన్నారు. కనుక అల్లూరి స్ఫూర్తితో మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అదేవిధంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి నేడు బిజెపి ప్రభుత్వం విద్యార్థులకు నష్టం కలిగించే విద్యా విధానాలు తీసుకువచ్చిందని నూతన జాతీయ విద్యా విధానం పేరుతో స్కూల్స్ ని మూసివేస్తుందని, విద్యలో కసాయి క్రోడీకరింస్తుందని అందుకని అల్లూరి స్ఫూర్తితో పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టి. అఖిల్, సురేష్, హైబు, మమత, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : మన్య ప్రాంతంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన

మహాపురుషుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, ఆయన సతీమణి చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్పర్సన్ జల్లి హలియా రాణి లు అన్నారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకుని స్థానిక హనుమాన్ కూడలి లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులపై బ్రిటీష్ పాలకుల దౌర్జన్యాలను చూసి చలించిన అల్లూరి సీతారామరాజు చిరుప్రాయంలోనే మన్య ప్రాంతానికి వచ్చి గిరిజనులలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి బ్రిటీష్ పాలకులను గడగడలాడించారన్నారు. ఆయన గిరిజనులలో నింపిన ఉద్యమ స్ఫూర్తి అజరామరమన్నారు ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, హేమంత్ కుమార్, లోవరాజు, దారబాబు, సోమరాజు, దానియల్, రాజు, శ్రీను, యోసేఫ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం : విప్లవ వీరుడు, మన్యం వీరుడు 127 జయంతి వేడుకలు గంగవరం మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విప్లవ వీరుడు భారతజాతి ముద్దుబిడ్డ అణగారిన గిరిజన ప్రజలను చైతన్య పరిచిన, స్వాతంత్ర్య కాంక్షలు అల్లూరి సీతారామరాజు ప్రతి ఒక్కరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆకాంక్షను చాలని అన్నారు. మర్రిపాలెం ఎంపీపీ పాఠశాలలో మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సత్య సులోచన, మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ పర్యవేక్షకులు సిద్దేశ్వర రావు, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి (2), స్థానిక ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోలు పల్లి వరలక్ష్మి,అల్లూరి సీతారామరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి కే విశ్వనాథం, రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు 50% సబ్సిడీతో మోటర్లు

- ఆంధ్రప్రదేశ్ మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి జలగం ప్రసాద్ రావు
- ఏఎన్ఎం, జిఎన్ఎమ్ విద్యార్థులకు ఉచిత వసతి కల్పిన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : ఏభై శాతం సబ్సిడీతో మండలంలోని ఆర్థికంగా వెనకబడిన రైతులకు దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు తన తండ్రి గారైన "జలగం వెంగళరావు చారిటబుల్ ట్రస్టు" ద్వారా మోటర్లు రైతులకు 50% సబ్సిడీతో మోటర్లు అందిస్తామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి జలగం ప్రసాద్ రావు పేర్కొన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని పెద్దమటపల్లి గ్రామం లో పర్యటించారు. కీర్తిశేషులు మాజీ ఎంపీపీ పెద్ద మట్టపల్లి లోని గుంపెనపల్లి రాజులు స్మారక స్థూపాన్ని సందర్శించి పూల మాలలు వేశారు. అనంతరం అక్కడి గ్రామ ప్రజలతో బాగోగులు గురించి మాట్లాడి అక్కడ సమస్యలు తెలుసుకుని వారి చేతనైనంత సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అక్కడ ప్రజలందరూ వర్షాధారిత వ్యవసాయ భూములు ఉన్నాయని తెలపగా అయితే మీకు బోరు అవసరం ఉన్నందున ప్రభుత్వంతో పని లేకుండా నేను 50% సబ్సిడీతో మో టర్లు ఇప్పిస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ పురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండిమేన లీలాకృష్ణ నాగేంద్ర ప్రసాద్ ,జనరల్ సెక్రటరీ ,కుంజా రమేష్ ,కుంజా గాంధీ ,కుంజా దుర్గారావు, తెల్లంసాయిబాబు,గుంపెనపల్ల వీరయ్య ముత్తయ్య శంకర్ సుబ్బలక్షిమ్మ తదితరులు పాల్గొన్నారు అనంతరం ఆయన మండల కేంద్రం రేఖ పల్లిలోని మామిడి రాజు ఇంటి ఆవరణలో రైతులతో సమావేశం ఏర్పాటుచేశారు. అక్కడకు కూనవరం, చింతూరు, వి.ఆర్.పురం మండలాలతోపాటు తెలంగాణ భద్రాచలం లో వున్న జలగం సన్నిహితులు పాల్గొన్నారు. అనంతరం ఆదివాసీ గిరిజన గ్రామాల స్థితిగతులపై ఆయన అడిగి తెలుసుకున్నారు . దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా పనిచేసిన నాటి పరిస్థితుల ఒక్కసారి వారు గుర్తుచేశారు.ఒక్క రోజులో రాజమండ్రి కి బస్ ఏర్పాటు చేసిన అక్షరాలను వారు గుర్తు చేశారు. అనంతరం అప్పటి నేతలతో కూలంకషంగా చర్చించి ఆదివాసీ గ్రామాల ప్రజలు కు వ్యవసాయం ఆధారిత కుటుంబాలకు 50%సబ్సిడీ మీద జలగం వెంగళరావు స్వచ్ఛంద సంస్థ ద్వారా అవసరం వున్న లబ్దిదారులను గుర్తించి వారికి వ్యవసాయ విద్యుత్ మోటార్లు అందజేస్తామన్నారు. జలగం వెంగళరావు స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన ప్రాంతాల విద్యార్థి విద్యార్థులకు ఉచితంగా వసతి ఏర్పాటు చేసి నర్సింగ్ లో జిఎన్ఎమ్ ఏఎన్ఎం లో చదివే విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశం లో జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి ,మండల సీనియర్ నాయకులు మామిడి రాజు , రెడ్డిమల్ల శ్రీనివాస్ రావు, బి ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు,ముత్యాల వరప్రసాద్,ఆచంట శ్రీను, చింతూరు మండల అధ్యక్షులు ఆచిబ్ వహీద్, కూనవరం మండల ప్రెసిడెంట్ శ్రీమంతుల వెంకటరమణ, బి సూరిబాబు, మండల కాంగ్రెస్ కార్యదర్శి నందికొండ శ్రీనివాస్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రైతాంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాల రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ సంబంధిత సమస్యలను నూతన ప్రభుత్వం గుర్తించి తక్షణమే పరిష్కరించి పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయ పరంగా అభివృద్ధికి తోడ్పడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం కృష్ణమూర్తి రెడ్డి లక్ష్మీ నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జాయింట్ కలెక్టర్ శోభికను ఆమె కార్యాలయంలో కలిసి వినతి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తరువాత జిల్లాలో పారిశ్రామికంగా గాని వ్యవసాయపరంగా గాని అభివృద్ధి ఏమాత్రం జరగలేదని, జిల్లాలో ఒక్క పరిశ్రమ కూడా లేకపోవడం తీరని లోటని అన్నారు.అలాగే జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు ఉన్నప్పటికీ అవి పరిపూర్ణంగా పూర్తి కాలేకపోవడంతో రైతులు సాగు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీర్ఘకాలంగా పార్వతీపురం సీతానగరం గరుగుబిల్లి మండలాల రైతులు ఎదురుచూస్తున్న జంఝావతి ప్రాజెక్టు సమస్యను పరిష్కరించి సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.పార్వతీపురం మండలంలో ఆడారు రిజర్వాయర్ను తక్షణమే పూర్తి చేయాలన్నారు. గుమ్మడి గడ్డపై రిజర్వాయర్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు వెంగళ రాయి రిజర్వాయర్ అదనపు ఆయికట్టు కాలువల పనులు పూర్తి చేస వారికి సాగునీరు అందించాలన్నారు.పెద్ద గడ్డకు ఎడమ కాలువ నిర్మించి లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు తోటపల్లి ఎడమ కాలువ సిమెంటు లైనింగు సత్వరమే పూర్తి చేయాలని కంచర గడ్డ కనుమలగడ్డ నువ్వులు గడ్డ పాలగడ్డ కేదారి పురం గడ్డ తాడికొండ గడ్డ తదితరు గడ్డలపై మినీ రిజర్వాయర్లు నిర్మించడం వలన రైతులకు ఎనలేని లాభం కలుగుతుందని వెంటనే వాటిపై దృష్టి సారించాలని కోరారు. వెంగల్ రాయ పెద్దగడ్డ తోటపల్లి కాలువలకు సిమెంటు లైనింగులు సత్వరమే పూర్తి చేయాలని తోటపల్లి పెద్దగడ్డ నిర్వాసితుల పునరావాసం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పునః ప్రారంభించాలని తద్వారా చెరుకు సాగును అభివృద్ధి చేసి రైతులను అదనపు లబ్ధి చేకూర్చాలని కోరారు. జిల్లాలోని ఏకైక జ్యూట్ మిల్ జూట్ మిల్లును తెరిపించాలని అలాగే రైతులు పండించే టమాటో చింతపండు కూరగాయలు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు నిర్మించాలని కోరారు లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో చెరుకు తరలింపుకు రవాణాచార్జీలు ప్రభుత్వమే లేదా ఫ్యాక్టరీ భరించే ఏర్పాటు చేయాలన్నారు. మొక్కజొన్న పత్తి అపరాలు జీడి తదితర పంటల సేకరణకు ప్రభుత్వం సాలూరు పార్వతీపురం పాలకొండ కురుపాములలో మార్కెట్లను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవ నాయుడు రైతు సంఘం ఉపాధ్యక్షులు బంటు దాసు నాయకులు బి అప్పారావు బోను గౌర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈమిర్చాతో పసుపు రైతుకు బాసట

వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరక్టర్ మోహనరావు

విశాలాంధ్ర-అరకులోయ: ఈ మిర్చా పసుపు రైతుకు బాసటగా నిలుస్తుందని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరక్టర్ మోహనరావు అభిప్రాయపడ్డారు. ఈ మిర్చా ప్రాజెక్టులో భాగంగా ఉద్యానశాఖ, డిజిటల్ గ్రీన్ సంస్థల ఆధ్వర్యంలో పసుపు, కొబ్బరి, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై సిద్ధం చేసిన వీడియోలను, రైతులకు చేరువ చేసేందుకు అరకులోయ మండల కేంద్రంలో బుధవారం వ్యవసాయ, ఉద్యానశాఖల సిబ్బంది, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోహనరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఏజెన్సీలో పండించే పసుపులో ఔషధ గుణాలు అధిక శాతంలో ఉన్నా, దిగుబడులు తక్కువగా ఉండటం వల్ల రైతులు పూర్తిస్థాయిలో ప్రయోజనం పొందలేక పోతున్నారన్నారు. ఏజెన్సీ వ్యాప్తంగా సేంద్రీయ పద్ధతుల్లో పసుపును సాగు చేస్తున్నా, రైతులు సరైన యాజమాన్య పద్ధతులను అవలంభించకపోవడం వల్ల దిగుబడులు తగ్గుతున్నాయని, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త పీబీ ప్రదీప్ పేర్కొన్నారు. కేవీకే శాస్త్రవేత్త సత్తిబాబు మాట్లాడుతూ సాగు ప్రారంభం నుంచి దిగుబడులు సాధించే వరకు సరైన యాజమాన్య పద్ధతులు అవలంభిస్తేనే నాణ్యమైన ఉత్పత్తులు వస్తాయని పేర్కొన్నారు. మరో శాస్త్రవేత్త బాబు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నా, సాగులో నూతన విధానాలు అవలంభించక పోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యవసాయశాఖాధికారులు నీలవేణి, ఫణిరాజ్ లు మాట్లాడుతూ పసుపు సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులు అందుబాటులోకి వస్తున్నా, వాటిని గిరి రైతులు అంది పుచ్చుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉద్యాన అధికారి శిరీష మాట్లాడుతూ మేలైన యాజమాన్య పద్ధతులను రైతులు అవలంభించేలా క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ గ్రీన్ ప్రతినిధి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పద్ధతులు రైతులకు చేరువ చేసేందుకు ఏపీ ప్రభుత్వం, ఈ మిర్చా ప్రాజెక్టును భాగస్వామ్యం చేసిందన్నారు. ఇప్పటికే సిద్ధం చేసిన వీడియోలను వాట్సప్, వాయిస్ మెసేజ్, చాట్ బాట్ ద్వారా రైతులకు చేరువ చేయాలన్నారు. అదేవిధంగా సాగుకు సంబంధించి సమయానుకూలంగా సూచనలు చేస్తూ శిక్షణ పొందిన సిబ్బంది రైతులకు అండగా నిలవాలని శ్రీకాంత్ కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులతో పాటు తది తరులు పాల్గొన్నారు.

మన్య ప్రాంతానికే గాక దేశానికే ఆదర్శనీయుడు అల్లూరి సీతారామరాజు

- గిరిజనులలో పోరాట స్ఫూర్తిని నింపిన వ్యక్తి అల్లూరి
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తి మన్య ప్రాంతానికే గాక యావత్ దేశానికి ఆదర్శమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు ఎం విజయ భారతి అన్నారు. అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడుకలను ఆ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులతో కలిసి గురువారం ఆమె ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటీస్ పాలకుల దాస్య శృంకలాల నుంచి గిరిజనులను కాపాడేందుకు చిరుప్రాయంలోనే మైదాన ప్రాంతం నుంచి మన్య ప్రాంతానికి వచ్చి స్థానిక గిరిజనులలో పోరాట స్ఫూర్తిని రగిలించి బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. ఆయన రగిలించిన స్ఫూర్తి మన్య ప్రాంతంలో నేటికీ మరువలేమన్నారు. ఆ రోజులలోనే మిరపకాయ టపాతో చెప్పి మరి దాడులు చేసిన మహావీరుడు అల్లూరి అన్నారు. ఆయన మరణించి వందేళ్ళు దాటినప్పటికీ ఆయన పోరాట, ఉద్యమ స్ఫూర్తిని మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల అధ్యాపకులు డాక్టర్ రమణ, డాక్టర్ కెజియా, లీలా పావని, సంతోషి, జగదీష్ బాబు, రవీంద్ర నాయక్, బాలరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి సతీష్, రవీంద్రబాబు, ప్రసాద్, నాగేంద్రబాబు, జగత్ రాయి, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో ఆదివాసీ పోరాటాలు ఉధృతం చేస్తాం

అల్లూరి జయంతి సదస్సులో ఆదివాసీ గిరిజన సంఘం పిలుపు

విశాలాంధ్ర-అరకులోయ : అక్కిపిడుగు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా మన్య విప్లవం శతోత్సవం సదస్సు అరకులోయ గురుకులం జూనియర్ కళాశాలలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జి బుజ్జి బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సదస్సులో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలో సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతం లో 100 సంవత్సరల క్రితం బ్రిటిష్ పాలకులు మన ప్రాంతంలో ఉన్న వనరులు దోచుకోవడానికి ఆదివాసులకు తీవ్ర హింసలు చేసేవారని వారు గుర్తు చేశారు . అల్లూరి సీతారామరాజు ఆదివాసుల ఐక్యత కోసం గ్రామ గ్రామాన తిరిగి బ్రిటిష్ పాలకులు చేస్తున్న ఆగడాలను ఎండ గట్టి చైతన్యం కల్పించి, ఆదివాసీ ప్రజలతో తిరుగుబాటు చేశారని రోడ్డు పనులు చేయించి కూలీ డబ్బులు చెల్లించేవారు కాదని, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ఆదివాసులకు సంఘం ఏర్పాటు చేసి మన్య విప్లవం రగిలించారని అడవి మీద ఆదివాసులకే హక్కు ఉండాలని అల్లూరి సీతారామ రాజు సాయుధ పోరాటం చేశారన్నారు. అల్లూరి సీతారామరాజు విద్యార్థి దశ నుండే పోరాట స్ఫూర్తి కలిగిన విప్లవ జ్యోతి ఆదివాసి ప్రాంతంలో జరుగుతున్న అన్యాయల పై పోరాటం చేశారు. ఆదివాసీ ప్రాంతంలో ఏ ఆశయం కోసం పోరాటాలు చేసారో, ఆ ఆశయం ఇప్పటికి వంద సంవత్సరాలు అయిన అల్లూరి ఆశయాలు సంపూర్ణంగా నెరవేరాలేదని. దేశంలో రాష్ట్రం లో ప్రభుత్వలు మారుతున్న ఆదివాసీ ప్రాంతంలో ఉన్న చట్టాలకు రక్షణ లేకుండా పోతుంది.ఆదివాసులకు 100% ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే జి.ఓ నెంబర్-3 సుప్రీం కోర్టు రద్దు చేసి నాలుగేళ్ల గడుస్తున్నా ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదని అటవీ చట్టాలను సవరణల పేరుతో గ్రామ సభ రద్దుచేశారు మనం ఎన్నుకొన్న ప్రజా ప్రతినిధులు మన గిరిజన ప్రజాల అభివృద్ధిని కాకుండా సొంత స్వలాభం కోసం చూస్తున్నారే తప్ప గిరిజన ప్రాంత మౌలిక అభివృద్ధి కోసం కాదు అందుకే అల్లూరి స్ఫూర్తితో గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం యువత పోరాటాలు చేయాలనీ పిలుపునిచ్చారు. దానికి ఆదివాసీ గిరిజన సంఘం ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు అప్పలరాజు రామారావు బుజ్జి బాబు ఆదివాసీ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు టి. జోషి ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్ మండలం కార్యదర్శి ఐసు బాబు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి మోహన్‌రంగా 77వ జయంతి

విశాలాంధ్ర-చింతూరు : చింతూరులో గురువారం వంగవీటి మోహనరంగా 77వ జయంతిని వంగవీటి మోహన్ రంగ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా స్థానిక గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పంచిపెట్టారు. అనంతరం చింతూరులో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వంగవీటి అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. సంతపాకలు లోని స్టేజి వద్ద కేక్ కట్ చేసి అభిమానులకు, సేవా సమితి సభ్యులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి దుర్గారావు, హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి కృష్ణనక్క శేఖర్, విష్ణు, శేషు ,గూడుపు, నాగరాజు , హరేంద్ర, నరేంద్ర ,ఇంద్ర ,కోట్ల బాబ్జి, చందు, నాగేశ్వరరావు, దాసర రవి, శ్రీను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద వర్ధంతి

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని వివేకానంద ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో రేఖపల్లిలో గురువారం వివేకానంద వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ వివేకానంద పేరుతో మండలంలో వివేకానంద ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేసి ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయని ఈ సందర్భంగా వారు అన్నారు అలాగే వివేకానంద యొక్క గొప్పతనం ఆయన చేసిన ఎన్నో సేవలు గురించి కొనియాడారు మండలంలో తోటి మీడియా మిత్రుల తోడ్పాటు అందిస్తూ మండలంలో సమస్యలపై అధికారులకు ప్రజలకు వారిదిగా ఈ ప్రెస్ క్లబ్ సభ్యులు ఉంటారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు మసకపల్లి సత్తిబాబు, డి రామారావు ఏ నాగేంద్రబాబు, వల్లి సుందరం, బి.నాగేశ్వరరావు, గోలి వికాస్, ఎం.నరేష్, వెంకటేష్, ఎడ్ల విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించండి : డిడి అన్నదొరై

విశాలాంధ్ర-సీతంపేట : ఐటీడీఏ పరిధిలో గల లబ్బ ఆశ్రమ ఉన్నత పాఠశాల నో గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ అన్న దొరై సందర్శించడం జరిగింది. పాఠశాలలో పరిసరాలు విషయాలు పరిశీలించడమైనది, వాటర్ ప్లాంట్ కండిషన్‌లో ఉందా లేదా పనిచేస్తుందా లేదా అనే విషయం, డ్రాప్ ఓట్స్ పిల్లల్ని తిరిగి పాఠశాలలో చేర్పించడం, టెక్ట్ బుక్స్ అందరు పిల్లలకి అందయ్యా లేదా అనేది పరిశీలించడం, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించడం డ్రైనేజీ క్లీన్ గా ఉందా లేదా అనేది స్టోర్ రూమ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అనేది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై వాకప్ చేయడం, స్టూడెంట్ కిడ్స్ అందరు విద్యార్థులకు అందజేయలేదని పరిశీలించడం ఈ కార్యక్రమంలో డిప్యూటీఈవో పాలక నారాయణ ఏ ఎమ్ ఓ కోటిబాబు సీఎంఓ చిరంజీవిలు జీసిడిఓ పాల్గొనడం జరిగింది.

చింతపల్లి పంచాయితీతో పాటు మండల అభివృద్ధికి సహకరించండి

చింతపల్లి సర్పంచ్ పుష్పలత, ఎంపీపీ అనూష దేవి

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి పంచాయతీతో పాటు మండలాభివృద్ధికి సహకరించి, కృషి చేయాలని చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. అల్లూరి జిల్లాకు నూతనంగా నియమితులైన కలెక్టర్ దినేష్ కుమార్ ను గురువారం మండల కో అప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, గన్నవరం ఎంపీటీసీ సభ్యురాలు గెమ్మెల సోని లతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధ్భంగా ఆయనకు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మేజర్ పంచాయతీ అయినా చింతపల్లిలో తాగునీరు, రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ తదితర అపరిష్కృత సమస్యలు అనేకం ఉన్నాయని, అదే క్రమంలో మండలంలో నెలకొన్న అనేక సమస్యలపై దృష్టి సారించాలని వారు కలెక్టర్ ను ఈ సందర్భంగా కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎఫ్ఐ బంద్

కురుపాంలో భారీ ర్యాలీ, మానవహారం
అల్లూరికి ఘనంగా నివాళ్లు
నీట్, నెట్ పరీక్షలు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

విశాలాంధ్ర-కురుపాం : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఎ) జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైందని, తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాసాలతో, భాధ్యతారాహిత్యంతో పరీక్షలు నిర్వహించారని వెంటనే నీట్ పరీక్షను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పి. రాజశేఖర్ డిమాండ్. పేపరు లీకుల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల బందు పిలుపులో భాగంగా గురువారం కురుపాం మండలం కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. మొదటగా ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో బందు ప్రాధాన్యత విద్యార్థులకు వివరించి బ్యాగులతో బయటకు పంపించారు. జూనియర్ కళాశాల జంక్షన్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా రావాడ జంక్షన్ వరకు ర్యాలీగా చేరుకొని, రావాడ కూడలి వద్ద మానవహారం చేపట్టారు. అనంతరం రోడ్డు ప్రక్కన్న అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలతో నివాలర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ నీట్ పరీక్షా లీకేజ్ తెరవెనుక బదాకార్పొరేట్, రాజకీయ కుంభకోణం ఉన్నదని, ఈ కుంబకోణంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడిపి, జనసేన, బిజెపి, వైసిపి నాయకులు నేటికి స్పందించకపోవడం అన్యాయమని విమర్శించారు. ఇకనైన అసెంబ్లీలో పరీక్ష లీకులను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎన్టిఎ వ్యవస్థను రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, పీహెచ్ అడ్మిషన్లు కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని, ముంబై ఐఐటి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు యూనివర్సిటీలో ప్రజాస్వామ్యాన్ని అణిచివేత చర్యలు ఆపాలని, దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేతను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుదేశ్, జశ్వంత్, అన్నాజీ, భరణి, సుబ్బారావు, విస్ను, అప్పన్న, మౌళి, కార్తీక్, రోహిత్, రాజేష్, సంతోష్, ఈశ్వరరావు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

రాష్ట్ర వైద్య శాఖ డైరెక్టర్

విశాలాంధ్ర-హుకుంపేట : గిరిజన ప్రాంతంలోని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య క్షేమాలపై వైద్య సిబ్బంది వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర వైద్య శాఖ డైరెక్టర్ రామ్నాథ్, జిల్లా వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. మండలంలోని బాకూరు ఆశ్రమ పాఠశాలలో గురువారం ఆయన జిల్లా వైద్య బృందంతో సందర్శించి విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలపై ఉపాధ్యాయులను, వైద్య సిబ్బందిని అడిగి ఆరతీశారు. పాఠశాల పరిస రాలను పరిశీలించి వైద్య సిబ్బంది విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవలపై రికార్డులను పరిశీలించారు. సికిల్ సెల్ ఎనీమియా ,మలేరియా, డెంగ్యూ, అతి సార వంటివ్యాధులు ప్రబలుతుండడంతో ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారిచాలన్నారు. అన్నారు దీంట్లో భాగంగా ప్రతి ఒక్క వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు విద్యార్థులకు వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి పాఠశాలల్లో స్ప్రేయింగ్ తో పాటు ఫాగింగ్ చేయాలని వైద్యాధికారుల ను ఆదేశించారు. మండలంలో గతం లో మలేరియాతో మృతి చెందిన సంఘటనలపై ఆరా తీశారు. ఆశ్రమ పాఠశాలలతో పాటు గ్రామాల్లో కూడా తప్పనిసరిగా స్ప్రేయింగ్ చేయించాలని ఆయన చెప్పారు. అనంతరం సుకూరులో జరుగు తున్న మెడికల్ క్యాంపులో సందర్శిం చి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసర్ పిఎస్ ఎస్ ప్రసాద్, ఏఎంఓ డి శేషాద్రి, విబి డి వి శ్రీనివాస్, స్థానిక పిహెచ్ సి వచ్చేసి కదా హెచ్ ఎస్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అధికారులతో డిపీఓ సమీక్ష

విశాలాంధ్ర-జీకే వీధి : మండల పరిషత్ కార్యాలయంలో సీజనల వ్యాధులపై అల్లూరీ సీతారామరాజు జిల్లా జిల్లా పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆర్ డబ్ల్యు జె ఈ ఈఓపీఆర్డి సచివాలయం సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు మాట్లాడుతూ మండలంలో సీజనల్ వ్యాధులు వలన రోగాల బారిన పడకుండా గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా పంచాయతీ సెక్రటరీలు ఎప్పటికప్పుడు పంచాయతీ పరిధిలో గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. నెలకు రెండుసార్లు రక్షిత మంచినీటి ట్యాంకులు శుభ్రపరచాలన్నారు త్రాగునీటి ట్యాంకుల పైప్ లైన్లు నిర్వహణ నాణ్యతను పరిశీలించాలన్నారు. నీటి నాణ్యత పరీక్ష ల గురించి కుటుంబ స్థాయిలో తీసుకోవలసిన జాగ్రత్తలుపై ఇక్కడ క్లోర్ స్కోప్ తో నీటిని ఎలా పరీక్షించాలో చూపించడం జరిగింది. దోమల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు పారిశుధ్యం పై నిర్వహణపై పంచాయతీలు పూర్తి బాధ్యతన్నారు. పంచాయతీ కమిటీల్లో క్రియాశీలక పాత్ర గ్రామపంచాయతీ ప్రజా ఆరోగ్య పరిస్థితులపై రోజువారి సమీక్షలు జరిపించలాన్నారు పంచాయతీలో ఇంటి పన్ను రసీదులు నిర్వహణ సెక్రటరీ లకు అడిగి తెలుసుకోవడం జరిగింది. లాగ్ బుక్ నిర్వహణ బ్లీచింగ్ పౌడర్ స్టాక్ రిజిస్టర్ అటువంటి మెయింటెన్స్ చెయ్యాలన్నారు. క్లాప్ మిత్ర జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఆర్డబ్ల్యూజేఈ భగవంతరావు ఈఓపిఆర్డి పాపారావు డి డి ఓ కే బాలకృష్ణ శ్రీనివాసరావు అరుణ కుమార్, రాజ్యలక్ష్మి సెక్రటరీలు సచివాలయం సిబ్బంది ఏఎన్ఎంఎస్ హెల్త్ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

జీప్ లైన్ రోప్‌వేను పర్యవేక్షించిన జడ్పిటిసి

విశాలాంధ్ర-అనంతగిరి... మండలం టూరిజం కేంద్రంగా ఉన్న బొర్రా కేవ్స్‌కు ఆనుకుని ఉన్న జీప్ లైన్ నిలుపుదల చేసిన జీప్ లైన్ రోప్‌వేను పర్యవేక్షించిన జడ్పిటిసి దీసరి గంగరాజు టోకురు సర్పంచ్ కిల్లో మోస్య ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జీప్ లైన్ టూరిజం స్వదినం చేసుకోవాలి, స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. పంచాయితీ ఆదీనంలో సొసైటీ ల ద్వారా అయిన నడిపించాలి, అనుమతులు లేకుండా జీప్ లైన్ నిర్మించిన గిరిజనేతరుడుపై చట్టపరమైన చర్యలు తెలుసుకొని 9 నెలల పాటు వసులైన 2.51 రెండు కోట్లా యాభై ఒకటి లక్షాల రూపాయలు రికావరి చేయాలి. ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజన హక్కులకు చట్టాలకు ఉల్లాంగించి అక్రమంగా నిర్మించిన అక్రమ వసుల్లకు పాల్పాడిన గిరిజనేతరుడు జస్టిన్ పై చర్యలు తీసుకోవాలని టూరిజం యాజమాన్యంతో కుమ్మకై ఆడిందే ఆట పాడిందే పాట ఇదీ గత ప్రభుత్వంలో జరిగిన తీరు. గిరిజన చట్టాలను ఉల్లాంఘించి అక్రమ వసుల్లకు పాల్పాడిన జస్టిన్ పై ఎటువంటి చర్యలు తీసుకొంటుందో చూడాలి జీప్ లైన్ తో పాటు బొర్రా కేవ్స్ ముఖచిత్రం అంత ఆక్రమించుకొని నున్నప్పుడు సిపిఎం పార్టీ ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు కలిసి అడ్డుకోవడం జరిగింది. యదేచ్చగా అక్రమ అనుమతులు ఇచ్చిన ఎండి,ఈడి,లపై కూడా చర్యలు తీసుకోవాలి, ఇటువంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ పర్యటన కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు టోకురు సర్పంచ్ కిల్లో మోస్య స్థానికులు పాల్గొన్నారు.

జులై 6న గుమ్మలో జూనోసిస్ డే

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని గుమ్మ, పశువైద్య కేంద్రములో ప్రపంచ జూనోసిస్ డే నిర్వహించ నున్నట్లు పశు వైద్య నిపుణులు డాక్టర్ కె.శైలజ ప్రకటించారు. ప్రపంచ జూనోసిస్ డే కార్యక్రమంలో భాగంగా పెంపుడు కుక్కలకు ఉచితం గా ఏంటి రేబిస్ టీకా వేయబడును. జూనోసిస్ వ్యాధులు అనేవి జంతువుల నుండి మనుషులకు, మనుషుల నుండి జంతువులకు సంక్రమించే వ్యాధులు.

ఈ అవకాశాన్ని పెంపుడు జంతువుల యజమానులు వినియోగించుకోవాలని కోరారు.